# పేకమేడలు

# చదువుకున్న కమల

[ 2 నవలల సంపుటం ]




రంగనాయకమ్మ

# పేక మేడలు
# చదువుకున్న కమల

[2 నవలల సంపుటం]

## రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033.

**పేక మేడలు**
**చదువుకున్న కమల**
[ 2 నవలల సంపుటం]

పేజీలు : 210
[ డెమ్మీ సైజులో,
హార్డ్ బౌండుతో]

ధర : **50** రూ.లు

రచనా కాలాలూ,
ప్రచురణ కాలాలూ:
' వివరణల' పేజీలో చూడండి!

ఈ సంపుటానికి,
మొదటి ముద్రణ: 2010 సెప్టెంబరు

**కంపోజింగ్ & పేజ్ మేకప్:**
ఎన్.రఘురామయ్య

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా
హైదరాబాదు - 500 020.

బైండింగ్:
**వై.వి.రెడ్డి బైండింగ్ వర్క్స్**
మూసారాంబాగ్
హైదరాబాదు - 36

**చిత్రాలు:**
పేక మేడలు: **గంగాధర్**
చదువుకున్న కమల: **బాపు**

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
( ఫోన్: 0866 - 2431181)

రంగనాయకమ్మ అడ్రసు:
76, లేక్-సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీహిల్స్ పోస్ట్
హైదరాబాదు - 500 033

# వి వ ర ణ లు

## పేక మేడలు

★ రచనా కాలం: 1962

★ ఈ నవల, మొదట, 1962లో,
'ఆంధ్రప్రభ' వార పత్రికలో, సీరియల్‌గా వచ్చింది.

★ పుస్తకంగా, 1962 జూలై నించీ,
2003 మార్చి వరకూ, 9 ముద్రణలు వచ్చింది.
10 వ ముద్రణ: 2010 సెప్టెంబరు.

## చదువుకున్న కమల

★ రచనా కాలం: 1966

★ ఈ నవల, మొదట, 1966లో,
'జ్యోతి' మాస పత్రికలో, సీరియల్‌గా వచ్చింది.

★ పుస్తకంగా, 1966 నించీ,
2004 మార్చి వరకూ, 7 ముద్రణలు వచ్చింది.
8 వ ముద్రణ: 2010 సెప్టెంబరు.

★

# పేక మేడలు

**భా**ను పగలబడి నవ్వుతోంది. ఉలిక్కిపడి లేచాను. ఏదో భయం ముంచుకొచ్చింది. భాను ఏడుస్తూం దేమో! ఈ అర్ధరాత్రి! ఒక్కతీ! చాలా సేపు చీకటిలోనే లేచికూర్చున్నాను. ఒకసారి వెళ్ళివద్దామా అనిపించింది. కానీ నేను అంత అర్ధరాత్రి వెళ్తే అతను ఏమైనా అనుకోవచ్చు. అనవచ్చు కూడా. ఆలో చనలోనే మగతగా నిద్రపట్టింది కొంత సేపు.

ఎవరో కంగారు కంగారుగా లేపు తున్నారు! తుళ్ళిపడ్డాను!

అతను, భాను భర్త రాజశేఖరం! మనిషంతా కంపించిపోతున్నాడు. "భాను .... లేదు. ఈ ఉత్తరాలు...." అంటున్నాడు తడబడుతూ.

నేను అదిరిపోయాను. శరీరమంతా గడ్డ కట్టిపోయింది. ఏదో పీడ కల జరుగు తున్నట్టు తోచింది. గొంతు పెగుల్చు కున్నాను. కంగారుగా అడిగాను — " భాను ఇంట్లో లేదూ? ఏమైంది?"

అతను అపరాధిలా తల దించు కున్నాడు. జంకుతున్నాడు. " ఏమో! నాకూ తెలీదు. బాబు ఏడుస్తోంటే మెలు కువ వచ్చింది, వాళ్ళమ్మ వస్తుందిలే — అని కాస్సేపు పడుకున్నాను. వాడు వంట గది ముందు కెళ్ళి ఏడుస్తోంటే లేచి వెళ్ళాను. ఎంత పిలిచినా జవాబు లేదు. నా కేదో అనుమానం వచ్చి గబ గబా గదిలోకి వచ్చి చూశాను. టేబుల్ మీద ఉత్తరాలు ఉన్నాయి. నాకు రాసింది పైన ఉంది. తీసి చూస్తే — 'మీ జీవితం లోంచి శాశ్వతంగా తప్పుకుంటున్నా'ననో ఏమిటో రాసింది. నేను పూర్తిగా చదవ లేదు. బాబుని పక్కింటి వాళ్ళకి అప్ప జెప్పి ఇలా వచ్చేశాను...." ఆగిపోయాడు.

అంతా అర్థమైంది. రాత్రి ఏదో గొడవ జరిగి ఉంటుంది. భాను అన్ని బంధాలూ తెంపుకుని, కన్న ప్రేమని కూడా చంపు కుని, తెగించింది! బలవంతంగా చచ్చి పోవటానికి వెళ్ళి పోయి వుంటుంది! "భానూ!" అంటూ వెర్రిగా అరిచాను. దుఃఖం ముంచుకొచ్చింది. భరించలేక గోడకు తల బాదుకున్నాను. " అయ్యో! భానూ....!"

చటుక్కున కర్తవ్యం గుర్తు కొచ్చింది. చొక్కా తగిలించుకున్నాను. భాను రాసిన ఉత్తరాలు చదివే సమయం కాదు. వాటిని జేబులోకి తోసేశాను. పక్క గదికి వెళ్ళి స్నేహితుల్ని ఇద్దర్ని లేపి సంగతి చెప్పాను. క్షణాలలో బీచ్ వైపూ, రైల్వే లైను వైపూ సైకిళ్ళ మీద బయల్దేరి పోయాం.

మూడు గంటల రాత్రి! కన్ను పొడుచుకున్నా కానరావటం లేదు. చీకటి కాటుకలా ఉంది. బీచ్ అంతా గాలించి వేశాం. వాళ్ళు ఇంకో వేపు వెళ్ళి

పోయారు. ఒక వేపు తడి ఇసుకలో దిగబడిపోయే కాళ్ళను ఈడ్చుకుంటూ, పరుగులు కాని పరుగులు పెడుతూ, నీళ్ళ వారకు టార్చి లైటు వేస్తూ, విరిగి పడే కెరటాలలోకి చూపులు పోనిస్తూ "భానూ! భానూ! చెల్లీ!... భానూ!" అని శక్తి కొద్దీ అరుస్తూ మూడు గంటల సేపు తిరుగుతూనే ఉండిపోయాను.

భళ్ళున తెల్లవారింది. ఆశాజ్యోతి ఆరిపోయింది! భాను మాయమైంది! అనంత సాగర గర్భంలో, నిత్యనూతన ప్రవాహంలో, కలిసిపోయింది. శాశ్వ తంగా వెళ్ళిపోయింది! "చెల్లీ!" అని కూలబడి పోయాను. పెద్ద పెట్టున ఏడ్చాను. "భాను వెళ్ళి పోయింది. ఇక లేదు! లేదు!" అనుకున్నాను.

మరు క్షణంలోనే ఆ దుఃఖం, గుండెల్ని పిండే ఆవేదన, భరించలేని ఆ ఆందోళన, అన్నీ అన్నీ మారిపోయాయి. అతని మీద కసి! క్రోధం! అసహ్యం! ప్రతీకారం! పిడికిళ్ళు బిగుసుకున్నాయి. పళ్ళు నలుగుతున్నాయి. శ్వాస శెగ అయింది. బయల్దేరాను.

వాళ్ళు ముగ్గురూ ఎదురు పడ్డారు. రైలు కట్టంతా వెదికి వచ్చారు. అతను నన్ను చూస్తూనే అన్నాడు — "రాత్రి రైల్వే లైనులో ప్రమాదం ఏమీ జరుగ లేదు. స్టేషన్‌లో కనుక్కున్నాను." కొంచెం తల దించుకున్నాడు.

"గొప్పపని చేశావ్. ఏ ప్రమాదం జరిగినా నీ దగ్గరే జరగాలి. నిజం చెప్పు! రాత్రేం గొడవ జరిగింది?"

అతను తెల్లబోయాడు. చులకనగా మాట్లాడుతున్నానని కాబోలు. మళ్ళీ అడగకుండానే అన్నాడు, "రాత్రి ఏం జరగలేదే!"

"ఏమీ జరగలేదూ? ఏమీ?"

"ఏమీ లేదండీ!"

"అలాగా? ఏమీ జరగకుండా ఉత్త పుణ్యానికే ప్రాణం కన్న మిన్నగా ప్రేమించే పసిబిడ్డని — కన్న కొడుకుని — విడిచి వెళ్ళిపోయిందా? దొంగ రాస్కెల్! నీ పాపం పండింది! నా చెల్లిని నీ ఇష్టం వచ్చినట్టు ఏడిపించి, ఏడిపించి, చివరికి ప్రాణాలు తీశావ్! మనిషిని నిలువునా హత్య చేసే నిన్ను.... నిన్ను...." ఫెడీ ఫెడీమని లెంపలు పగలగొట్టాను. తన్నాను. పొడిచాను. చంపినంత పని చేశాను. స్నేహితులు అడ్డుకోబోతే పరు గెత్తాను. ఆ స్థితి వర్ణనాతీతం! అయో మయం! భాను చచ్చిపోయింది. కొడు కును విడిచి చచ్చి పోయింది. వాడి బాధ్యత నాది! నాది!

★ ★ ★

**బా**బు ఒడిలో నిద్రపోతున్నాడు. ఆ పసితనం చూస్తూన్న కొద్దీ దుఃఖం పొర్లుకొస్తూంది. నా కన్నీళ్ళు జారి బాబు బుగ్గల మీద పడుతున్నాయి. తల దించుకుని తడి తుడుస్తున్నాను. రైలు శరవేగంతో పరిగెడుతూంది. రైలుకు వ్యతిరేకంగా నా మనస్సు వెనక్కి.... వెనక్కి....!

★ ★ ★

స్కూలు ఫైనలు ఫలితాలు వచ్చాయి. సంతోషం ముంచు కొచ్చింది. క్షణాల మీద వెళ్ళి భానుతో సంతోషాన్ని పంచుకోవాలని అనిపించింది. అయినా నాన్న చెప్పిన పనులతో రెండు రోజుల దాకా ఊరు కదలటానికి వీల్లేక పోయింది.

రైలు దిగి బాబాయి గారి ఇల్లు చేరేసరికి సాయంకాలమైంది. వీధి గుమ్మంలో అడుగు పెడుతూనే పిన్నీ, బాబాయీ, అక్కయ్యలూ అంతా ఎదురుపడి పలకరించారు. మే మిద్దరం పాసైనందుకు సంతోషం వెలిబుచ్చారు. మా ఇంటి క్షేమ సమాచారాలు కనుక్కున్నారు. మా ఊరి విశేషాలు తెలుసుకున్నారు. ఉభయ కుశలోపరి. అంతా ఏక సందడి! “ కేశవ్ అన్నయ్య వచ్చాడు”, “ కేశవ్ మామయ్య వచ్చాడు” అంటూ ఇంట్లో పిల్లలంతా అన్ని వరసల వాళ్ళూ బిలబిల్లాడుతూ ముట్టడించారు. అందరికీ మిఠాయి పంచి పెట్టాను. బూరలూ, ఈలలూ తీసి ఇచ్చాను. నా చేతుల్లోంచి లాక్కుంటూనే పిల్లలంతా మూక ఉమ్మడిగా చెవులు చిట్లి పోయేటట్టు బూరలు ఊదుతూ ఈలలు వేస్తూ సంత గోల చేసేస్తూంటే భాను విసుక్కుంటూ లేచి వెళ్ళి పోయింది. పరీక్ష పాసై నందుకు ఎంతో సంతోషంగా ఉంటుందనీ, నన్ను చూడగానే నవ్వుతూ పలకరించి గల గలా మాట్లాడుతుందనీ అనుకున్నాను. అదేం లేదు. ఎందుకో ఉదాసీనంగా, విచారంగా ఉన్నట్టు కన్పించింది. పిల్లల్ని పోగేసుకుని పిల్లల కన్నా ఎక్కువగా అల్లరి చేసే భాను అంత ముభావంగా ఉండటం ఎన్నడూ చూసిన గుర్తు లేదు. “ ఏం భానూ, అలా ఉన్నావ్?” అని నవ్వుతూ పలకరిస్తే, “ ఏం లేదు” అంది పొడిగా. అంతలోనే పిల్ల వెధవల గోలకు చిరాకుపడి వెళ్ళి పోయింది. నాకేం అర్థం కాలేదు.

పిన్ని వంటింటికేసి వెళ్తూంటే వెనకే నడుస్తూ, “ ఎందుకు పిన్నీ, భాను అదోలా ఉంది?” అన్నాను.

పిన్ని వంట గదిలోకి నడిచి పీట వాల్చింది కూర్చోమని. తను బియ్యం చేట దగ్గరికి తీసుకొని కూర్చుంది. “ పరిస్థితులు అర్థంచేసుకోలేకపోతే ఎన్ని చదువులు చదివితే ఏం లాభంరా? కాలేజీ చదువులు చదువుతుందంటా, కూడదన్నామని పొద్దుటి నుంచీ పంతం పట్టి అలా ఆకలి కడుపు మాడ్చుకొంటూ కూర్చుంది, చూడు కేశవ్!....”

పిన్ని ఏదో చెప్పబోతూంటే ఆశ్చర్యం కొద్దీ “ అయితే భాను కాలేజీలో చేరదూ?” అన్నాను.

“ బాగుందిరా నువ్వు చెప్పేదీ! చీమల పుట్టలా గంపంత కుటుంబం, ఇంటి నిండా ఆడ మూక. పెళ్ళిళ్ళూ పబ్బాలూ, పురుళ్ళూ పుణ్యాలూ — పుట్టే వాళ్ళు పుడుతూంటే, ఎదిగే వాళ్ళు ఎదుగుతూంటే, ఇల్లంతా ఖర్చుల మయం అయి పోతూంటే ఎంతకని భరించటం? వందలూ వేలూ వచ్చి

పడుతున్నాయా? ఉన్న ఊళ్ళో స్కూలు ఉంది కాబట్టి ఇంత వరకూ చదువు కొంది. బాగానే ఉంది. ఆడ పిల్లల్ని పొరుగూళ్ళు పంపి చదివించటం అంటే మనకు శక్తి ఉందా? దానికి మాత్రం ఇవన్నీ తెలీవనా?'' - పిన్ని కాసేపు ఊరుకుంది. నేను అయోమయంగా కళ్ళు పెట్టుకుని చూస్తూ కూర్చున్నాను. అయితే భాను ఇక చదవదా?

" దానికి సరస్వతీ కటాక్షం ఉంది. నిజమే, చదివిస్తే వృద్ధిలోకి వస్తుంది. కానీ మనకు తాహతేదీ నాయనా? దాని కోరికలన్నీ తీరే రాత ఉంటే నా కడుపున ఎందుకు పుడుతుంది?'' - పిన్ని గొంతు పూడి పోయింది. కొంగుతో కళ్ళు ఒత్తు కొంటూంటే నా మనసంతా వికలమై పోయింది. పేదరికమంటే ఏమిటో తొలి సారి అర్థమైంది.

నిజమే, బాబాయికి ఆస్తి తక్కువ. సంతతి ఎక్కువ. రాబడి తక్కువ! ఖర్చులెక్కువ! ఒక కూతుర్ని కాలేజీ చదువులు చదివించటం బాబాయికి సాధ్యమయ్యే పని కాదు. పిన్నికి కూతురు మీద ప్రేమ ఉండీ, కూతురి తెలివి తేటల మీద విశ్వాసం ఉండీ, చెయ్యగలిగిందేమీ లేదు. కాని భాను కోరికని ఇంత తేలిగ్గా తోసివేస్తే భాను ఏమౌతుంది? ఎలా భరిస్తుంది?

భాను .... భానుమతి .... నాకు పెద నాయనమ్మ మనవరాలు. కిందటి సంవత్సరం వరకూ మాకు బంధువులమనే పరిచయం తప్ప మరేమీ లేదు. నేను మొదటి సంవత్సరం స్కూలు ఫైనలు తప్పినప్పుడు అత్తయ్యగారి ఊళ్ళో చదువు మానేశాను. నాన్న ఇక్కడ హైస్కూల్లో చేర్చి ఈ బాబాయిగారి ఇంట్లో ఉంచాడు. భాను ఫిఫ్తు ఫారం పాసై స్కూలు ఫైనలుకి వచ్చింది. ఇద్దరం ఒకే క్లాసు కావటంతో చాలా సంతోషం కలిగింది. ఇంట్లో అందరికన్నా భాను నాకు ఎక్కువ చేరువైంది.

నేను ఈ ఇంటికి వచ్చిన మొట్ట మొదటి రోజు బిడియంగా వీధి గదిలో కూర్చున్నాను. భాను వచ్చి చాలా చనువుగా పలకరించింది. " అన్నయ్యా! అమ్మ భోజనానికి రమ్మంటోంది'' అంది. నా శరీరం పులకరించింది. హృదయానికేదో పారవశ్యం కలిగించింది ఆ 'అన్నయ్యా' అన్న పిలుపు! నా స్వంత చెల్లి కూడా అలా ఎన్నడూ పిలిచి ఎరగదు. ఎందుకో దానికి నన్ను అమ్మ పిలిచినట్టే 'కేశీ' అని పేరు పెట్టి పిలవటమే అలవాటైపోయింది. చిన్నతనంలో అది తప్పని ఎవరూ చెప్పలేదు. నేను పెద్దవాడి నయ్యాక ఎంత చెప్పినా ఫలితం కన్పించలేదు. " నా ఇష్టం వచ్చినట్టు పిలుస్తా, నీకేం? పలక్కపోతే మాను'' అని మొరా యిస్తుంది ప్రతీ సారీ.

ఈ నాడు భాను 'అన్నయ్యా!' అని పిలిచింది. భాను ముఖంలోకి చూస్తూ ఉండిపోయాను.

భాను నవ్వుతూ, " ఆకలి వెయ్యటం లేదేమిటి?'' అంది.

నేను మౌనంగా లేచాను. ఆ నాడే భాను నా మనస్సులో సుస్థిరమైన, విశాలమైన చోటు ఆక్రమించుకుంది. అప్పటి నుంచీ నేను ప్రాణ సమానంగా ప్రేమిస్తూ వచ్చిన చెల్లి భాను!

భాను నా కన్నా రెండు సంవత్సరాలు చిన్నది. తెల్లగా, సన్నగా, ఉంటుంది. రూపానికి మించిన తెలివి తేటలు గలది.

నేను రెండో సంవత్సరం చదువుతూ కూడా చాలా విషయాలూ, పాఠాలూ, లెక్కలూ భాను దగ్గర నేర్చుకొనే వాడిని. భాను నాకు ఒక విషయం బోధపరు స్తూంటే, భాను అంత తెలివిగా వుందని నాకే గర్వం కలిగేది. భానుకి సైన్సులో, లెక్కల్లో ఎప్పుడూ ఫస్టు మార్కులే వస్తూండేవి. ఇద్దరం కలిసి స్కూలుకి వెళ్ళేవాళ్ళం. కలిసి సినిమాలు చూసే వాళ్ళం. కలిసి నవలలు చదివే వాళ్ళం. స్నేహితుల ఇళ్ళకు తిరిగే వాళ్ళం. ఇద్దరం కలిసి సినిమాలు చూసీ, కథలు చదివీ, తర్కించు కొనేవాళ్ళం.

ఒక సారెప్పుడో ఎవరో ఇస్తే 'పేక' పట్టుకొచ్చాను — " ఎప్పుడన్నా ఆడు కోవచ్చని తెచ్చాను భానూ!" అన్నాను.

భాను మొహం చిట్లించేసింది — "పేకాట ఆడుకుంటామా? అది వ్యసనం!" అంది.

" డబ్బుల్తో కాదు. ఊరికే, సరదాకే" అన్నా.

కోపంగా " వ్యసనం మీద సరదా ఏమిటి? ఆ ముక్కలన్నీ చింపేసి పొయ్యిలో పడెయ్యి!" అంది.

మళ్ళీ మళ్ళీ అడిగాను. ఒప్పు కోలేదు. నాకో ఆలోచన వచ్చింది" నీకు పెళ్ళయ్యాక మీ ఆయనకి పేకాట ఇష్టమైతే ఏం చేస్తావు?" అన్నాను.

" అలాంటి మనిషిని నే నసలు పెళ్ళే చేసుకోను" అంది.

నేను నవ్వాను — " అలాంటి మని షని నీకు ముందే తెలుస్తుందా? పెళ్ళ య్యాకే తెలిసిందనుకో! అప్పుడూ?"

మొదట ఆశ్చర్యపోయింది. తర్వాత కొంచెం నవ్వి — " అలాగైతే.... అతనికి చెప్పి మాన్పిస్తాను" అంది.

" అతను నీ మాట వినకపోతే?"

" వినడా? చూద్దువు గాని వింటాడో లేదో!" అంది. ఎంత నమ్మకం ఆ నాడు, తన జీవితం లోకి వచ్చే మనిషి మీద భానుకి.

తనకి నచ్చని విషయాల మీద చాలా గట్టిగా ఉండేది.

అసలు భాను మనస్తత్వం చాలా సున్నితం.

తల్లి అయినా ఒక్క మాట ఎక్కువ అంటే సహించలేని అభిమానం! మాటకు మాట జవాబు చెప్పే పౌరుషం!

" అమ్మ ఏదైనా అంటే మాత్రం కుండ బద్దలు కొట్టినట్టు జవాబు చెప్తావా?" అంటే, " ఏం? నన్ను అనవస రంగా అంటే నేను బాధపడనూ?" అనేది.

చిన్న తనంలో తల్లి మాటలే పడని భాను, 'భర్త' దగ్గిర ఎంతెంత అవ మానాలు పడిందో! అటువంటి దౌర్భా గ్యులు ఎందరో ఇరవై నాలుగ్గంటలూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1014**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**